# మన సాక్షి గొంతుక

ప్రజా గొంతుక న్యూస్ చానల్

## పిసిసి చీఫ్ పదవికి నానాపటోల్‌రాజీనామా

మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్ర పిసిసి చీఫ్ పదవికి నానా పటోలే రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి బాధ్యత వహిస్తూ తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.రాజీనామా పత్రాలను సోమవారం కాంగ్రెస్ అధిష్టానానికి పంపారు. అయితే ఈ రాజీనామాను కాంగ్రెస్ అధిష్టానం ఇంకా ఆమోదించలేదని తెలుస్తోంది.ఇటీవల మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ) పరాజయం పాలైన సంగతి తెలిసిందే. 103 స్థానాల్లో పోటీ చేయగా కేవలం 16 స్థానాలను మాత్రమే దక్కించుకుంది. సకోలీ నియోజకవర్గంలో నానాపటోల్ కేవలం 208 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు.2021లో బాలాసాహెబ్ థోరట్ స్థానంలో మాజీ ఎంపి అయిన నానాపటోల్ కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. నానాపటోల్ నాయకత్వంలో ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. 17 స్థానాలకు గాను 13 స్థానాల్లో విజయం సాధించింది.అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీట్ల ఒప్పంద చర్చల్లో అధిక స్థానాల కోసం కాంగ్రెస్ పట్టుబట్టింది. దీంతో కాంగ్రెస్, శివసేన (యుబిటి), ఎన్‌సిపి (శరద్‌పవార్) పార్టీల మధ్య ఘర్షణకు దారితీసింది. నానాపటోల్ నేతృత్వంలో సీట్ల చర్చలకు ఉద్ధవ్‌థాకరే నిరాకరించినట్లు వార్తలు వచ్చాయి.అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ నేతృత్వంలో ఎంవిఎ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని నానాపటోల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై శివసేన (యుబిటి) నేత సంజరు రౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## సైతాను' ఉద్ధవ్ థాక్రే

### కంగనా రనౌత్ తీవ్ర విమర్శలు..



మన సాక్షి గొంతుక డెస్క్ సైతాను' అంటూ శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ థాక్రేపై సినీనటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తీవ్ర విమర్శలు చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో శివసేన (యూబీటీ) కేవలం 20 సీట్లు సాధించిన విషయం తెలిసిందే.నేపథ్యంలో ఇవాళ కంగనా రనౌత్ ఢిల్లీలో మాట్లాడుతూ.. ఉద్ధవ్ థాక్రే ఇంత ఘోరంగా విఫలమవుతారని తాను ముందుగానే ఊహించానని తెలిపారు. దేవుడు ఎవరు? సైతాను ఎవరు? అన్న అంశం.. మహిళలను గౌరవిస్తారా? లేదా? మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తారా? లేదా? అన్న విషయాలపై ఆధారపడి ఉంటుందని కంగనా రనౌత్ అన్నారు. దాన్ని బట్టే దేవుడు ఎవరో సైతాను ఎవరో గుర్తించగలమని చెప్పారు.సైతాను ఎటువంటి విధిని ఎదుర్కొంటుందో అటువంటిదాన్నే ఉద్ధవ్ థాక్రే ఎదుర్కొన్నారని అన్నారు. మహిళలను గౌరవించని వారు ఎన్నటికీ గెలవరని చెప్పారు. వారు ముంబైలోని తన ఇంటిని కూల్చారని, తనను దూషించారని అన్నారు.2020లో అప్పటి ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని మహా వికాస్ అఘాడి ప్రభుత్వంతో అప్పట్లో కంగనా రనౌత్ గొడవ పడ్డారు. అప్పట్లో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ కంగనా రనౌత్‌కు చెందిన బాంద్రా బంగ్లాను కూల్చివేసింది. ఆ బంగ్లాను నిబంధనలకు విరుద్ధంగా కట్టారని బీఎంసీ చెప్పింది.

## అదానీ రూ.100 కోట్లు తిరిగి ఇచ్చేస్తున్నాం'




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణకు అదానీ ఇచ్చిన నిధులపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా అదానీ అంశంపై చర్చ జరుగుతుండడంతో..సీఎం రేవంత్ ఈ విషయంపై స్పందించారు.'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ఎంతో మంది నిధులు ఇచ్చారు. అలాగే స్కిల్ యూనివర్సిటీకి అదానీ కూడా నిధులు ఇచ్చారు. అదానీకే కాదు ఏ సంస్థకైనా రాజ్యాంగ బద్ధంగా పెట్టుబడులు పెట్టడానికి హక్కు ఉందని సీఎం రేవంత్ తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై దుమారం చెలరేగుతోంది.అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను వెనక్కి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. ఆ మొత్తాన్ని తిరిగి తీసుకోవాలని అదానీకి లేఖ రాశాం. అదానీ వివాదంపై తెలంగాణకు సంబంధం లేదు. అదానీ నిధులు తెలంగాణకు వద్దు. అదానీ తన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు ప్రచారం చేస్తున్నారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు.కొందరిని మోదీ ముందు మోకరిల్లడానికి ఢిల్లీ వెళ్లడం లేదు. వారిలా కేసుల నుంచి తప్పించుకోవడానికో మేము ఢిల్లీ వెళ్లడం లేదు. గత పదేళ్లలో రాష్ట్రానికి వేల కోట్ల అన్యాయం జరిగింది. ఈ నిధులను మేము తిరిగి తెచ్చుకోవడానికి వెళున్నాం. ఇది బీజేపీ ఖజానా నుంచి రాష్ట్రానికి ఇవ్వడం లేదు. కేంద్ర ఖజానా నుంచి ఈ నిధులు రాష్ట్రానికి నిధులు ఇస్తారు. రాష్ట్రానికి నిధులు రాబట్టుకోవడానికి ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వెళ్తున్నాం. ఈ విషయాన్ని కొందరు తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ఫాంహౌస్‌లో పడుకుంటే నిధులు రావు. ఎలా అయినా ఢిల్లీ నుంచి నిధులు రాష్ట్రానికి తెచ్చుకుంటాం.' అంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు.



## మేం కేసీఆర్ తయారు చేసిన దళం

మన సాక్షి గొంతుక డెస్క్ కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు కరెంట్ టైమ్ వస్తుండే అని కేటీఆర్ తెలిపారు. అదే రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొట్టిండని.. పింఛన్ పెంచలేదని.. బోనస్ బోగస్ అయ్యిందని తెలిపారు. ఆడబిడ్డలకు మహాలక్ష్మి స్కీం రాలేదని అన్నారు. . గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు.ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే%ా%లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు

## జాతీయ స్థాయిలో పవన్‌కి కీలక పదవి?

మన సాక్షి గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా పులు రాష్ట్రాల్లో తెలుగు ఓటర్లు గణనీయంగా కనిపిస్తారు. ముఖ్యంగా దక్షిణాదిన వివిధ రాష్ట్రాల్లోని పలు సెగ్మెంట్లలో ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు.అటు చూస్తే తెలుగురాష్ట్రాల్లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న పవన్‌కళ్యాణ్‌కి బాషారహితంగా అభిమానులకు కొదవలేదు. ఆ క్రమంలో బీజేపీ జనసేన అధ్యక్షుడ్ని తన ట్రంప్ కార్డుగా మార్చుకుంటుందా? సనాతన ధర్మ సూత్రాలతో దేశవ్యాప్తంగా ఫోకస్ అవుతున్న జనసేనాని ఎన్డీఏ కూటమికి స్టార్ క్యాంపెయిన్ కానున్నారా? మొన్న తెలంగాణ నిన్న ఆంధ్ర ప్రదేశ్‌లో పవర్ చూపించి.. మహారాష్ట్ర ప్రచారంలో సత్తా చాటుకున్న ఏపీ డిప్యూటీ సీఎం నెక్ట్స్ టార్గెట్ ఏంటి?మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి సారథ్యంలోని మహాయుతి- ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించింది. ఈ విజయంలో జనసేనాని, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాత్రను తప్పకుండా ఒప్పుకోవాల్సిందే. పవన్ ప్రచారం చేసిన షోలాపూర్, పూణే, లాతూర్, బల్లార్ పూర్, కసబపేట్, డేగులూర్, భోకర్ లాంటి చోట్ల అధిక స్థానంలో బిజెపి కూటమి గెలుపొందింది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అద్భుతమైన రెస్పాన్స్ లభించింది. ఆయా ప్రాంతాల్లో పవన్ సభలకు ప్రజలు స్వచ్ఛంధంగా పోటెత్తారు. మరాటా గడ్డపై తెలుగు ప్రజల సంఖ్య ఎక్కువగా ఉన్నచోట్ల




పవన్ ఇమేజ్ ఏంతో మహా ఫలితాలతో వెల్లడైంది.తమిళనాడు తో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి పాగా వేసేందుకు పవన్ కళ్యాణ్‌ని సనాతన ధర్మం పేరుతో వినియోగించుకోబోతుందంటున్నారు.. దక్షిణాదిలో ఐదు రాష్ట్రాలు ఉండగా ఒక ఏపీలో మాత్రమే బిజెపి కూటమి అధికారంలో ఉంది.. మహారాష్ట్రలో సాధించిన విజయంతో మిగిలిన చోట్ల పాగా వేసేందుకు పవన్ కళ్యాణ్ అనే ఆయుధాన్ని వినియోగించబోతోందంట.. మొత్తమ్మీద పవన్‌కళ్యాణ్ నేషనల్ లీడర్‌గా ఫోకస్ అవుతుండటంతో జనసైనికులు సంబరాలు చేసుకుంటున్నారు.

# శబరిమలకు 4వ సారి మహాపాదయాత్ర

## విజయవంతంగా పూర్తి చేసిన గొనె వీరేందర్ రెడ్డి గురుస్వామి

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా లోని, రేగడి చిలకమర్రి:

శబరిమలకు మహాపాదయాత్రగా ప్రతీ సంవత్సరం వెళ్లే భక్తులలో గొనె వీరేందర్ రెడ్డి గురుస్వామి ఈ ఏడాది నాలుగోసారి మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేశారు. అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆశీస్సులతో, రేగడి చిలకమర్రి గ్రామం నుంచి 1200 కిలోమీటర్ల మేర పాదయాత్రగా బయలుదేరి, శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. స్వగ్రామానికి తిరిగి వచ్చిన అనంతరం, వీరేందర్ రెడ్డి తన తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అయ్యప్ప భక్తులు ఘనంగా ఆయనను సత్కరించారు. శాలువాతో సన్మానించడమే కాకుండా,




భక్తులు ఆయన ఆధ్యాత్మిక అంకితభావానికి ప్రశంసలు అందించారు. సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దయతో, అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆశీస్సులతో మహాపాదయాత్ర విజయవంతమైంది. ఈ ఆధ్యాత్మిక యాత్ర మాకు సంతృప్తి, ఆనందాన్ని అందించింది. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా కుటుంబం మీద ఉండాలని కోరుకుంటున్నాం," అని చెప్పారు.

# సత్య నారాయణ స్వామి వ్రత పూజలో

## పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మన సాక్షి గొంతుక చేగూర్:

చేగూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచనపల్లి అంజన్ గౌడ్ ఇంటిలో నిర్వహించిన సత్య నారాయణ స్వామి వ్రతం పూజలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగ నరసింహ, తదితరులు హాజరై పూజకు మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వామివారికి పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతన సమాజంలో ఒకతరహా సామరస్యాన్ని నెలకొల్పుతుందని పేర్కొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తాటిపల్లి లో హిందూ జన జాగరణ రథ యాత్ర.

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి హిందూ జన జాగరణ రథం విచ్చేసిన సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర మహిళ లు ఘనంగా మంగళ హారతులతో స్వాగతం పలికారు. రథ యాత్ర గ్రామంలో ఊరేగింపు చేసిన అనంతరం ఆంజనేయ స్వామి గుడి వద్ద వీడ్కోలు పలికిన మహిళలు ఈ సందర్భంగా రథ యాత్ర ప్రముఖ్ సిద్ధం మహేష్ మాట్లాడుతూ.. తల్లి లాంటి హిందూ మతం వదిలి ఇతర మతల్లోకి మారడం.. చాలా తప్పు.. హైందవ



ధర్మం ప్రపంచన్ని కూడా మేల్కొలుపుతుంటే మనం ఇతర మతం వెంట పడటం వల్ల చాలా దురదృష్టం అన్నారు. కావున ప్రతి హిందువు కూడా తన సనాతన ధర్మం విశ్వ వ్యాప్తి చేయడానికి కంకణ బద్దులై పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బింగి జ్యోత్స్న, వేణు,కనపర్తి వాణి, అట్ల జ్యోతి రెడ్డి,పిల్లి రాజశేఖర్, పంబాల రజినీ, అనుషా, నక్క జ్యోతి, పూజిత, సరిత, భారతి, రచర్ల రాజేశ్వరి, రమ, సుమలత, గ్రామ బీజేపీ నాయకులు. మరియు వివేకానంద పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న

## ప్రాణ దాత కటుకం గణేష్

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 25:-

డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ 93 వ జయంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 149 వ జయంతి పురస్కరించుకొని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదారాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లెజెండరీ-2024 కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక,సంఘ సేవకుడు,రక్తదాన సంధాన కర్త,ప్రాణదాత కటుకం గణేష్ ను డా.ఎ.పి.జె అబ్దుల్ కలాం లెజెండరీ 2024 అవార్డును అందించి సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్.సరోజనమ్మతో పాటు సినీ నటుడు నరేన్ తేజ్ పలువురు ముఖ్య అతిథులుగా విచ్చేసి




మాట్లాడుతూ ఉమ్మడి ఉత్తర తెలంగాణ జిల్లాలలో రక్తదానం పై కటుకం గణేష్ యువతలో విస్తృత అవగాహన కల్పించి,వేలాది మంది రక్త దాతలను స్వచ్ఛంధ రక్త దాతలుగా తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని, గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంధ రక్త దాతలచే రక్తదాన సంధాన కర్తగా నిర్వహించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వారు పేర్కొన్నారు. ఇదివరకే పలు రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన గణేష్ కు అబ్దుల్ కలాం లెజెండరీ అవార్డు అందించడం తమ సంస్థకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. గణేష్ ఆధ్వర్యంలో మరిన్ని సమాజహిత కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆయనకు తమ లాంటి స్వచ్ఛంధ సంస్థలు వెన్నుదన్నుగా ఉంటాయని వారు తెలిపారు .అనంతరం అవార్డు గ్రహీత కటుకం గణేష్ మాట్లాడుతూ తన సేవలకు గుర్తింపుగా అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు డా. ఎ.పి.జె అబ్దుల్ కలాం లెజెండరీ-2024 అవార్డు కు ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేయడం సంతృప్తిని అందించిందని, రక్తదానంపై తాను మరిన్ని విస్తృత కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికను రూపొందించు కున్నానని,తనకు సహకరిస్తున్న స్వచ్ఛంధ రక్త దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# స్పెషల్ అధికారుల పర్యవేక్షణలో నిత్యం

## అవస్థలు పడుతున్న ప్రజలు

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం

నవంబర్ 25 మన సాక్షి

గొంతుకఆత్మకూర్ మండల పరిధిలో తుక్కాపురం గ్రామంలో ఇంటింటికిసిపిఎంకార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వేముల బిక్షంమాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాలన కాలం పూర్తయి అయినా రాష్ట్ర ప్రభుత్వంపట్టించుకోవడంలేదని గ్రామాలలో స్థానికంగా డ్రైనేజీ రోడ్లు సీసీ రోడ్లుఅనేక సమస్యల పైన పెన్షన్లు రేషన్ కార్డులు సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు



అర్హులైన వారికి రేషన్ కార్డులు పెన్షన్లు రైతుబంధు రుణమాఫీ ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లు నిర్మాణం చేస్తామని ఇచ్చిన హామీలను పక్కన పెట్టిందని ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనితోపాటు స్థానికంగా గ్రామాలలో పెండింగ్లో ఉన్న స్థానిక సమస్యలని పరిష్కారం చేయాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మల్లెల శ్రీశైలం,గాదె ఎల్లేష్,పొనగాని స్వామి,వనం హరీష,గాజుల పాపయ్య,వనం రాములు, వనం లక్ష్మి,పొనగాని కళమ్మ, గాజుల అలివేల తదితరులు పాల్గొన్నారు,

# శబరిమలకు 3వ మహాపాదయాత్ర

## విజయవంతంగా పూర్తిచేసిన గణేష్ గురుస్వామి

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా

బ్యూరోరాజేంద్రనగర్ నియోజకవర్గం, శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన బహదూర్ అలీ మొక్త ప్రాంత నివాసి కుడల గణేష్ గురు స్వామి తన మూడవ మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి శంషాబాద్‌కు చేరుకున్నారు. క్రీ.శే. శ్రీ శ్రీ బాబు గురు స్వామి ఆశీస్సులతో 19 సంవత్సరాలుగా మాలధారణ కొనసాగిస్తూ, ప్రతి సంవత్సరం అల్లం శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో జై శ్రీరామ్ మహాపాదయాత్రను నిర్వహిస్తున్నారు. ఈసారి గణేష్ గురు స్వామితో పాటు వీరేందర్ రెడ్డి గురు స్వామి తన నాల్గవ, బండారి శివకుమార్ గురు స్వామి,4వ



మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేశారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ మహాయాత్ర విజయవంతమవడంతో, గణేష్ గురు స్వామిని అయ్యప్ప భక్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ గురు స్వామి మాట్లాడుతూ, "క్రీ.శే. శ్రీ శ్రీ బాబు గురు స్వామి, అల్లం శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి ఆశీస్సులతో, శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దివ్య అనుగ్రహంతో మూడు సార్లు మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేయడం నాకు అత్యంత ఆనందాన్నిచ్చింది. శబరిమల పాదయాత్ర ప్రతి భక్తుడికి విశేషమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది" అని తెలిపారు. శబరిమల మహాయాత్ర భక్తుల నిబద్ధత, సమర్పణ భావాలను ప్రతిబింబిస్తూనే, వారి జీవితాల్లో ఆధ్యాత్మిక ప్రగతికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

## తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి ఎంపీడీవో

నవంబర్ 25 మన సాక్షి గొంతుకఆత్మకూరు (ఎం)మండలంలో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండలం లో ఈనెల తొమ్మిదవ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ రాములు నాయక్ తెలిపారు,ఇట్టి సర్వే సుమారుగా 98 శాతం పూర్తి అయింది,ఇందులో భాగంగా మండలం లోని గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా ,అదేవిధంగా మీరు అందుబాటులో లేకపోవడం లేదా మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100% నమోదు కొరకు అందరు కూడా సహకరించగలరు,ఇందులో భాగంగా మిగిలిన కుటుంబాలు ఎవరైనా దయచేసి మీ సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నోడల్ అధికారి/మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఫోన్ ద్వారా 8978280040,8099894949 ద్వారా లేదా ప్రత్యక్షంగా సంప్రదించి మీ కుటుంబాన్ని ఇట్టి సర్వేలో నమోదు చేయించుకోవాల్సిందిగా ఎంపీడీవో జె రాములు నాయక్ కోరారు.

## బీసీ సేన నందిగామ మండల నూతన కమిటీ ఏర్పాటు

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



నందిగామ మండల కేంద్రంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు మేక్కొండ నరేష్ ఆధ్వర్యంలో బీసీ సేన సమావేశం నిర్వహించారు. నందిగామ కృష్ణ ఆధ్వర్యంలో మండల కమిటీ ఏర్పాటుచేయబడింది. మండల అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా రాఘవేందర్ చారి నియమితులయ్యారు.సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ గారు హాజరై ప్రసంగించారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారు కూడా పాల్గొన్నారు.బర్క కృష్ణ మాట్లాడుతూ, "బీసీలు ప్రస్తుతం చాలా వెనుకబడిపోయారని, మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైందని" అన్నారు. బీసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగితే ఏ రాజకీయ పార్టీలు తట్టుకోలేవు అని వ్యాఖ్యానించారు. కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్ని రంగాల్లో 50% రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, బీసీలు దేశం అంతటా ఐక్యంగా నిలబడడం అత్యవసరమని, బీసీల శక్తి ప్రదర్శనతో సమాజంలో మార్పు తేవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో బీసీ సేన నాయకులు సతీష్, గిరి రామ్ చందర్, శివ కుమార్ చారి, మల్లేష్ యాదవ్, బాలకృష్ణ, రాము, రాము చారి, అరవింద్, శ్రీను, మల్లేష్, రాకేష్, రాజశేఖర్, రామకృష్ణ, ప్రవీణ్, శంకర్, రాఘవేందర్, మనీ చారి, శ్రీకాంత్, నరేష్ గౌడ్, కుమ్మరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

"బీసీల శక్తిని తక్కువగా అంచనా వేయవద్దు. బీసీలు ఐక్యంగా నిలబడితే సమాజంలో మార్పు సాధ్యమవుతుంది," అంటూ సమావేశం ముగిసింది.

## నూతన మొబైల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

గుర్రంపోడు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రిన్స్ మొబైల్స్ %డ% ఎలక్ట్రానిక్స్ ని సోమవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు, ప్రిన్స్ మొబైల్స్ ప్రోప్రేటర్ పోలేపల్లి నరేష్ మాట్లాడుతూ మావద్ద అన్ని రకముల బ్రాండెడ్ కంపెనీ సెల్ ఫోన్లు, టీవీలు, ఫ్రిడ్జ్ లు, ఎలాంటి చార్జీలు లేకుండా ఆన్లైన్ కంటే తక్కువ ధరలో బజాజ్,టీవీఎస్ ఈ,ఎం,ఐ లో లభిస్తాయని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తగుల్ల సర్వయ్య, గాలి రవికుమార్, కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, చనమల జగదీశ్వర్ రెడ్డి, సూదిని జగదీశ్వర్ రెడ్డి, జాలచిన సత్తయ్య, సయ్యద్ మియా, మేడి వెంకన్న, పగిళ్ల లాలయ్య, వెలుగు యాదయ్య, కుప్ప అమరేందర్, కమతం జగదీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## వికలాంగుల పెన్షన్ 6000కు పెంచాలి కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలి

### వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు నారాయణ్ రెడ్డి వినతిపత్రం అందజేత

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో






రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి గారికి వికలాంగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరెడ్డు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000లకు పెంచుతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచినా హామీలు అమలు చేయకపోవడం విచారకరమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపు విషయంలో కాలయాపన చేయడం వికలాంగుల పట్ల అసమంజసమైన తీరు అని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించి, కొత్తగా పెన్షన్ పొందదలచిన వారికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జే స్వరాజ్య పార్టీ బర్ల ఆంజనేయులు, డీస్పీ పార్టీ రవిందర్, వికలాంగుల సంఘం ఎన్పిఆర్డి మద్దతు ప్రకటించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కోని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షురాలు తాళ్ల నిర్మల, బాలమణి నర్సింహులు, రవిందర్, రఘువీర్, మల్లేష్, జంగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ల న్యాయమైన హక్కుల సాధన కోసం పెన్షన్ పెంపు, నూతన పెన్షన్ మంజూరు, ప్రత్యేక సంక్షేమ శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అనిత రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అనిత రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మాజీ చైర్మన్ కు ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. మాజీ చైర్మన్ తో పాటు మాజీ జెడ్పిటిసి గోవిందమ్మ, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, గౌరవాధ్యక్షులు సదానందం గౌడ్, వైస్ చైర్మన్ శేఖర్, కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో కేటీఆర్‌కు సంఘీభావం

మన సాక్షి గొంతుక ప్రతినిధి /గుర్రంపోడు :

ఫార్మాసిటీ పేరుతో గిరిజన,దళిత, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండకు నిరసనగా మహా ధర్నాకు వెళుతున్న కేటీఆర్ కు సోమవారం నల్లగొండ బైపాస్ రోడ్డు నందు నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు, మండల బీఆర్ఎస్ నాయకులు వజ్జ ధనుంజయ,మేకల వెంకట్ రెడ్డి,అయిత గోని కృష్ణ గౌడ్, కామల్ల రాములు,షేక్ సిరాజ్, వనమాల మహేందర్,మేడి లింగయ్య,కుందారపు యాదగిరి, పోలేపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బచ్చనబోయిన శివ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:



గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన బచ్చనబోయిన శివ ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యునిగా రెండవ సారి ఎన్నికయ్యారు. ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోరఖ్పూర్ నగరంలో జరిగిన 70వ ఏబీవీపీ జాతీయ మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో జాతీయ కార్యవర్గ సభ్యులుగా రెండవ సారి శివ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక చేసినందుకు గర్వపడుతున్నాని అన్నారు. అధిష్టానం తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. విద్యార్థులకు నిరుద్యోగులకు అండగా నిలుస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన భారత స్థాయి అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని విద్యార్థులు నిరుద్యోగుల కోసం కృషి చేస్తానని, విద్యార్థులందరినీ దేశ భక్తి వైపు నడిపిస్తానని శివ చెప్పారు. జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన శివకు జిల్లాలో పలువురు ప్రముఖులు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ జడ్పీటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి,జర్నలిస్టు రమణ గౌడ్

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మండల కేంద్రానికి చెందిన సిరిగిరి జంబులమ్మ సోమవారం అకాల మరణం చెందారు. ఈ విషాదకర ఘటనపై స్పందించిన మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి,కేశంపేట మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి రమణ గౌడ్, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ,విశాల శ్రావణ్ రెడ్డి రూ. 5000/-గుండ్రాతి రమణ గౌడ్ రూ.5000/- అందజేశారు.బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి పక్షాన తమ వంతు సహాయంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మంచే కృష్ణయ్య, గంజాయి దశరథ్, మారం వెంకటయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.బాధిత కుటుంబానికి అందించిన ఈ సహాయం, గ్రామస్తుల సానుభూతి మరియు మానవత్వం వెలుగు చూపించింది.

## అయ్యో రైతన్న ఎంత కష్ట వచ్చేనే

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి

పాపన్నపేట ఐకెపి సెంటర్లో ఘరానా మోసం ఒక్క క్వింటాల్కు 40 రూపాయలు వాసులు 2 రూ, రైతుపై అధిక భారం పట్టించుకోని అధికారులుమండల కేంద్రమైన పాపన్నపేటలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు తప్పని తిప్పలు ప్రభుత్వాలు మారిన రైతుల బతుకులు మారయ్య అని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు పాపన్నపేట వడ్ల కొనుగోలు కేంద్రంలో క్వింటాలు కు 40 రూపాయలు చెల్లిస్తున్న అధికంగా 2 రూపాయలు వసూలు చేస్తున్నారు ఇది ఏంటని ప్రజలు ప్రశ్నిస్తే హమాలీలు తాడు గుంజటానికి అలాగే సంచికి ప్రింట్ వేయాలంటూ ఏవో కట్టు కతలు చెబుతూ రైతన్నలను మభ్యపెడుతున్నారు ఇదేంటని ప్రశ్నిస్తే దళారులు మీకేం తెలుసు అని రైతులను బెదిరిస్తున్నారు







## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి



మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామంలో బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ను మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామంలో ముగ్గురికి సహాయం మంజూరు అయింది. ఈ%వ% కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిటలక్షప్ప, నరేందర్ గౌడ్,మాజీ ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, బొల్లి మల్లయ్య గౌస్, ఎమ్ డి కలీం దోమకొండ కిషన్ రెడ్డి కుమ్మరి పోచయ్య లక్ష్మణ్, విటల్, చోటు ఆబేద్ దుర్గేష్ లాలయ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఈ రోజు ముప్పారం లో స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పర్యటించనున్నారు

మన సాక్షి గొంతుక నాగార్జున సాగర్ నియోజకవర్గప్రతినిధి

నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా 26 నవంబర్ .2024 అనగా ఈరోజు ముప్పారం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి పర్యటించి సమయం ఉదయం 12:00 గంటలకు. ముప్పారం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుంది.కావున మాజీ జడ్పిటిసి, పిఏసిఎస్ చైర్మన్ %డ% డైరెక్టర్ లు ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్ లు ,మాజీ ఎంపీటీసీ లు ,మాజీ సర్పంచ్ లు ,వార్డ్ నెంబర్ లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు , ఐ యన్ టి యూ సి నాయకులు ,యన్ యస్ యూ ఐ నాయకులు ,మహిళా కాంగ్రెస్ విభాగం కార్యకర్తలు సోషల్ మీడియా విభాగం ,ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనవలసిందిగా విజ్ఞపి.అంకతి సత్యం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



## తీన్మార్ మల్లన్న ఏమ్మెల్సీ పదవికి తక్షణమే రాజీనామా చేయాలి - బొంగరాల యేసురాజు

మన సాక్షి గొంతుక నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రతి నిధి



కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కుల రాజకీయాలకు తెర లేపుతూ రాష్ట్ర నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్న తీన్మార్ మల్లన్న తక్షణమే రాజీనామా చేయాలని నియోజకవర్గం యస్సి సెల్ నాయకులు బొంగరాల యేసురాజు మాదిగ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజాస్వామ్య పద్ధతిలో కులాలకు,మతాలకు అతీతంగా పోటీ చేసి పార్టీ ఓట్లతో ఏమ్మెల్సీ గా విజయం సాధించి,కుల రాజ్యకీయాలకు తెరలేపి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు రాసిన స్కిప్ట్ చదువుతూ పెద్దలు కుందూరు జానారెడ్డి పై విమర్శలు చేయడం నీ స్థాయికి తగువకాదు, ఆయన హయంలో బీసీ ,యస్సి , యస్టి లను రాజకీయ ప్రజా ప్రతినిధులుగా నియమించిన చరిత్ర తెలుసుకోవాలని, మహానియురలి విగ్రహామును అడ్డుపెట్టుకొని కుల రాజకీయాలకు తెర లేపుతూ సంస్కారం లేని మాటలు మాట్లాడుతూ నీ దిగజారుడు తనం నిరూపించుకున్నావు, ఇతర కులాల ఓట్లు వద్దు అనడం కాదు,నీకు దమ్ముంటే తక్షణమే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## రికవరీ అయిన చరవాణీలు అందజేత.

మనసాక్షి గుంతూక మెదక్ ప్రతినిధి




ఎక్కడైనా సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైన వెంటనే స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.సోమవారం వారికి ఠాణాలో మూడు చరవాణీలు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు.ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఏబీవీపీ 70 వ జాతీయ మహాసభలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ నెంబర్ గా చింతకాయల ఝూన్సీ ఎంపిక

మన సాక్షి గొంతుక నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రతి నిధి



నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఝూన్సీ ఏబీవీపీ 70వ జాతీయ మహాసభల్లో సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికయ్యారు ఈ నెల 22, నుండి 24 తేదీల్లో గోరఖ్పూర్ లో 70వ జాతీయ మహాసభలు జరుగుతుండగా తెలంగాణ ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝూన్సీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికయ్యారు వీరు నల్గొండ జిల్లా, అనుముల మండలం , శ్రీనాదపురం(అంబట్పల్లి) గ్రామానికి చెందినవారు వీరు హైదరాబాద్ యల్ .యల్ .యం రెండవ సంవత్సరం చదువుతున్నారు. ఆస్థానం తనకు దక్కినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తుందని అన్నారు. జాతీయ భావంతో జాతీయ పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న విద్యార్థి పరిషత్ అనేక సమస్యల పైన నిరంతరం ఉద్యమాలు చేస్తూ విద్యార్థి, నిరుద్యోగ, ప్రజలకు అండగా నిలుస్తున్న విద్యార్థి పరిషత్ లో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తన పైన విశ్వాసం తో బాధ్యతను ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం,అఖిల భారత స్థాయి అధికారులకు ధన్యవాదములు తెలియ చేస్తూ సంస్థ చెప్పిన ఏ పని నైనా బాధ్యతగా స్వీకరించి సంస్థ కోసం, సమాజం కోసం పని చేస్తూ తన పైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని సదా భరతమాత సేవలు కొనసాగుతానని అన్నారు. వీరు గతంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా, నగర కార్యదర్శిగా, రెండుసార్లు జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా పనిచేశారు.

# జనగామ జిల్లాలో
# “ఇచ్చి అడుగవోతే”లఘుచిత్రం చిత్రీకరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (నవంబర్ 25):కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) యూట్యూబ్ ఛానల్ అధ్వర్యంలో”ఇచ్చి అడుగవోతే” అనేలఘుచిత్రం సోమవారం జనగామ జిల్లాలో చిత్రీకరించారు.ఈ లఘుచిత్రం రెండు కుటుంబాల మధ్య డబ్బులు సృష్టించిన అలజడి ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని నిర్మించారు.కథ అనేక మలుపులు తిరుగుతుంది.అలోచింపజేసి కనువిప్పు కలిగించడంతో కథ సుఖాంతమౌతుంది.ముగింపులో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సమాజానికి గొప్ప సందేశాన్ని అందించారు.ఈ లఘుచిత్రానికి కథ,స్క్రీన్ ఫే,నిర్మాత,దర్శకత్వంజి.కృష్ణ,అసిస్టెంట్ కెమెరా మెన్‌శివరాత్రి రాజేష్,డిఒపి,ఎడిటింగ్‌శ్రీకాంత్ నాయక్ సమకూర్చారు. నటినటులుగా జి.కృష్ణ,అయిలా సోమనర్సింహచారి,లగిశెట్టి ప్రభాకర్,పన్నీరు సత్యం,అనంతోజు శశిధర్, అంబాల శ్రీనివాస్ గౌడ్,చిలుమోజు దక్షిణామూర్తి,పొట్టబత్తిని భాస్కర్, ఎండబట్ల శ్రీనివాస్,దిగోజు సాంబయ్యాచారి,మద్దోజు సిద్దిరాములు,పానుగంటి హరిహరకృష్ణ,పొట్టబత్తిని శైలజ,దిగోజు శ్రీలక్ష్మీ,కారంగల్లా రవళి,బోళ్ల స్వప్న నటించారు.ఈ సందర్భంగా ఛానల్ ప్రధాన కార్యనిర్వాహకులు జి.కృష్ణ మాట్లాడుతూ ఛానల్ గతంలో అప్లోడ్ చేసిన వీడియో సందేశాలు ప్రేక్షకుల విశేష ఆదరణ పొందుతున్నాయని అన్నారు.అలాగే ఈ లఘుచిత్రం మరింత ప్రేక్షకాదరణ పొందుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఛానల్ ను సబ్స్క్రైబ్ చేసుకుని కామెంట్,లైక్,షేర్ చేయాలని జి.కృష్ణ కోరారు.

# మృతుల కుటుంబాలకు
# ఆర్థిక సహాయం అందజేత

## అందించిన సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందిన నూనె నూనె నరసయ్య,ఇంజ చంద్రయ్య ల కుటుంబాలకు ఆర్థిక సహాయంగా ఒక్కొక్క కుటుంబానికి సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలను పరామర్శించి, నేనున్నానని ధైర్యాన్ని నింపారు. రానున్న రోజుల్లో ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటికి వచ్చి అడగకుండానే ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు రుణపడి ఉంటామని అన్నారు వారి సహాయాన్ని మరువలేమని తెలియజేశారు. ఈ సందర్భంగా కోక్కలకొండ బాబు ,బుడిగే రామచంద్రం ,ఈర్ల శివరాములు, వస్పరి నర్సింలు, తుప్పతి చంద్రయ్య ,శ్రీపతి అనిల్ ,కే లింగం, రేణిగుంట బాలయ్య ,కిష్టయ్య మంత్రి సిద్ధులు ,నర్మెట్ట బాలరాజు, మామిడి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.





# మృతుడి కుటుంబ సభ్యులను
# పరామర్శించిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక/ తొర్రూర్ ప్రతినిధి, తొర్రురు పట్టణంలోని మున్సిపాలిటీ 5 వ వార్డులో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అనుమాండ్ల వెంకట్ రెడ్డి రెండు రోజుల క్రితం మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మృతికి ప్రగడసానుభూతిని తెలిపిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తొర్రురు ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, తోరూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, చాపల బాపి రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి శంకర్, బిజ్జల అనిల్, శ్రవణ్, ఏఎంసి డైరెక్టర్ అచ్చి రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం
# ఎదుట వికలాంగులు ధర్నా

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య
## వికలాంగుల సమస్యలు పరిష్కారం చేస్తా.. జిల్లా కలెక్టర్ హామీ




**కంగ్టి, నవంబర్ 25, మన సాక్షి గొంతుక:-**

వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయకుంటే ఉద్యమం ఉదృతం చేస్తామని %చీూ=ణ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హెచ్చరించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని %చీూ=ణ% రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచుతామని హామీ నిచ్చినరని, అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పెన్షన్ పెంచేందుకు డబ్బులు లేవని చెప్తూనే మరో వైపు కమిషన్ల్ వచ్చే ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎలా కేటాయిస్తున్నారని అన్నారు.పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాలో వికలాంగుల శాఖలో ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు.ఖాళీగాఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ పరిశ్రమలలోనిరుద్యోగ వికలాంగులకు ఉపాధి అవకాశలు కల్పించాలని డిమాండ్ చేశారు.తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 25,000 ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఐకెపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్ల్ను బలోపేతం చేసి అందులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయూలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్ లో 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయినా వారికి సర్టిఫికెట్స్ పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామి పథకంలో జాబ్ కార్డ్స్ ఇచ్చి 150 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు.వికలాంగులతో ప్రత్యేకంగా గ్రూప్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. సదరం క్యాంపు నిర్వహణలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా స్థాయిలో 3నెలలకు ఒక్కసారి జరగాల్సిన కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం ఎందుకు ఏర్పాటు చేయడం లేదన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం ఉదృతం చేస్తమాని హెచ్చరించారు.

## జిల్లాలో వికలాంగుల సమస్యలు పరిష్కారం చేస్తాం... జిల్లా కలెక్టర్ హామీ

సంగారెడ్డి జిల్లాలోని వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి హామీ ఇచ్చారు. ప్రయివేట్ పరిశ్రమాల్లో నిరుద్యోగ వికలాంగులకు ఉద్యోగలు కల్పించేందుకు ప్రత్యేకంగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తమాని తెలిపారు. వికలాంగులతో ప్రత్యేక గ్రూప్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు.వికలాంగుల సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యం బస్వారాజు,, జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి మల్లేశం,కోశాధికారి బుక్క ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు, లలిత, రాంచందర్, సహాయ కార్యదర్శులు అశ్వక్, రాజ్ కుమార్, శోభమ్మా, జిల్లా కమిటీ సభ్యులు

సంగమేష్, నర్సిములు, బిస్మిల్లా, సత్యనారాయణ, మచ్చేందర్, కృపవరం, కృష్ణ లతో పాటు వివిధ మండలాల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.